TELANGANA STATE COMMISSION
FOR BACKWARD CLASSES
# 6-2-915, 4th Floor, Rear Block,
Hyderabad Metro Water Works,
Khairatabad, Hyderabad - 500 004.

Phones : 040-2339 5675 / 76 / 79
Mobile : 8331966987
E-mail : tsc-bcs@telangana.gov.in
tscbcs2014@gmail.com
bsramulu@gmail.com

**B.S. RAMULU**
**CHAIRMAN**

పత్రికా ప్రకటన

తేది: 11.01.2019

## మండల్, అనంతరామన్, హవనూర్ కమిషన్ల తెలుగు నివేదికలు, బీసీ నోట్‌బుక్(ఇంగ్లీష్)- తొలి ప్రతులను గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహ్మన్‌కు అందచేసిన బీసీ కమిషన్

* గవర్నర్‌తో ప్రత్యేకంగా సమావేశమైన బి.సి. కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు
* దేశంలోనే మొదటి సారిగా ప్రాంతీయ భాషలోకి మండల్ కమిషన్, హవనూర్, అనంతరామన్ కమిషన్ల నివేదికలు

తెలంగాణ బిసి కమిషన్ తెలుగులోకి అనువదించి, ప్రచురించిన మండల్ కమిషన్, హవనూర్, అనంతరామన్ మరియు ఇంగ్లీషులో ప్రచురించిన “బిసి నోట్‌బుక్” గ్రంథాల తొలి ప్రతులను గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహ్మన్‌కు తెలంగాణ బీసీ కమిషన్ అందచేసింది.

శుక్రవారం నాడు రాజ్‌భవన్‌లో ఈ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహ్మన్‌తో తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ బి.ఎస్.రాములు, సభ్యులు డా॥వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డా॥ఆంజనేయగౌడ్, జూలూరు గౌరీశంకర్, సభ్యకార్యదర్శి శ్రీమతి అనితా రాజేంద్ర ఐ.ఎ.ఎస్., లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎమ్.బీ.సీ. కార్పోరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

భారత దేశ సామాజిక నేపథ్యం, ప్రజలకు రిజర్వేషన్ల ఆవశ్యకతకు గల ప్రామాణికమైన మండల్, అనంతరామన్, హవనూర్ కమిషన్ నివేదికలను తెలుగులోకి తీసుకువచ్చి బిసి కమిషన్ గొప్ప పని చేసిందని గవర్నర్ అభినందించారు. దేశంలో బిసిలకు రిజర్వేషన్ల అమలుకు మూలాధారంగా నిలిచిన ఈ నివేదికలను తెలుగులోకి తీసుకురావడం గొప్ప ప్రయత్నం అని గవర్నర్ అన్నారు. ఈ నివేదికల విషయమై బిసి కమిషన్‌తో పలు అంశాలపై గవర్నర్ చర్చించారు. ఇలాంటి బృహత్కర కార్యాచరణను మునుముందు కూడా కొనసాగించాలని సూచించారు.

దేశంలోనే బిసిలకు విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లకు కారణభూతమైన మండల్ కమిషన్ నివేదిక, రాష్ట్రంలో రిజర్వేషన్ల అమలుకు మూలాధారమైన అనంతరామన్ కమిషన్ రిపోర్టులను, రిజర్వేషన్ల ఉనికికి చిరునామాగా నిలిచిన హవనూర్ కమిషన్ నివేదికలను తెలుగులోకి తేవడం జరిగిందని బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు, ఇతర వ్యవస్థలకు రిజర్వేషన్ల ఆవశ్యకత, ప్రయోజనాలు స్పష్టంగా తెలియచెప్పేందుకు వీలుగా ఈ ఆంగ్ల నివేదికలను తెలుగులోకి అనువదించడం, సందర్భోచితంగా విశ్లేషించడం జరిగిందన్నారు. గడిచిన సంవత్సర కాలంగా దేశంలోని ఆయా రాష్ట్రాలకు చెందిన బిసి కమిషన్ల నివేదికలను, తెలంగాణ బిసి కమిషన్ క్షుణ్ణంగా అధ్యయనం చేసిందని వారు వివరించారు. మొదటిదశలో భాగంగా పలు కమిషన్ నివేదికలలో ప్రామాణికంగా నిలిచిన జాతీయ స్థాయిలోని మండల్, రాష్ట్రాల స్థాయిలోని అనంతరామన్(ఉమ్మడి ఆ.ప్ర.), హవనూర్ (కర్ణాటక) నివేదికలను తెలుగు భాషలోకి తేవడం జరిగిందన్నారు. అలాగే బిసి కమిషన్ గతంలో తెలుగులో ప్రచురించిన “బిసి నోట్‌బుక్” (రాజ్యాంగంలోని అధికరణలు, విశ్లేషణలతోకూడిన) పుస్తకాన్ని ఇంగ్లీషులోకి తేచ్చామన్నారు. ఈ గ్రంథాలలో సంగ్రహంగా పీఠికలను చేర్చి సులభంగా ప్రజలకు బోధపడేలా కృషిచేశామని వివరించారు.

పి. సాయిబాబా
OSD To Hon'ble Chairman
Mob: 7093702855

# ఫోటో రైటప్

శుక్రవారం నాడు రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నర్సింహ్మన్‌ను కలిసి మండల్, అనంతరామన్, హావనూర్ కమిషన్ తెలుగు నివేదికల తొలి ప్రతులను అందజేస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బి.ఎస్.రాములు, సభ్యులు డా॥వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు, డా॥ఆంజనేయ గౌడ్, జూలూరు గౌరీశంకర్, సభ్య కార్యదర్శి శ్రీమతి అనితా రాజేంద్ర లు చిత్రంలో రాష్ట్రం ఎంబిసి కార్పోరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ కూడా ఉన్నారు.

# ఫోటో రైటప్

శుక్రవారం నాడు రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నర్సింహ్మన్‌ను కలిసి మండల్, అనంతరామన్, హవనూర్ కమిషన్ తెలుగు నివేదికల తొలి ప్రతులను అందజేస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బి.ఎస్.రాములు, సభ్యులు డా॥వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు, డా॥ఆంజనేయ గౌడ్, జూలూరు గౌరీశంకర్, సభ్య కార్యదర్శి శ్రీమతి అనితా రాజేంద్ర లు చిత్రంలో రాష్ట్రం ఎంబిసి కార్పోరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ కూడా ఉన్నారు.